వేసవి కాలానికై సరి కొత్త స్టాకు
PRINTED COTTON SAREES
ప్రింటెడ్ కాటన్ చీరలు
ఆకర్షణీయమైన రంగులు. ఇంకా ప్రింటెడ్ వాయిల్, ప్లోజులకు లాన్, ప్రింటెడ్-ప్లెను-లాన్‌లు వచ్చినవి
బుల్ చంద్ & కో
"సిల్క్ ప్యాలెస్" ఆబిడ్ రోడ్
ఫోన్: 4233
(Khan and Sons)

Reg. No H-534 4 పేజీలు: 7 నయా పైసలు

ఆంధ్రజనత

Andhra Janatha సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం Hyderabad.

వీనస్ డ్రెస్సెస్
అందమైన బిస్కి రెడిమేడ్ దుస్తులను తయారు చేయువారు.
H. O. విజయవాడ
బ్రాంచి
3477 రాష్ట్రపతిరోడ్,
సికింద్రాబాద్

సంపుటి 3 హైదరాబాద్: ఆదివారం 16-3-1958 సంచిక 244

భాషావిషయకమైన పట్టింపులు ప్రస్తుతఉద్యోగులకు వర్తించవు

నైపుణ్య జీవితం ఆదర్శం

పెన్షనర్‌లకు ముఖ్య మంత్రి ఉద్బోధ

హైదరాబాద్, మార్చి 15

విశ్రాంతి తీసుకొనవలసిన వయసులో, యువకులకంటె ఎక్కువ చురుకుగా పని చేస్తున్న ప్రధాని నైపుణ్య జీవితం ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ఇక్కడ పెన్షనర్ల సమావేశంలో ఉద్బోధించారు.

ఆంధ్రప్రదేశ్ సివిల్ పెన్షనర్ల సమావేశానికి ముఖ్యమంత్రి నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు. పూర్వం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్ర శాఖలో ఆచార్యుడుగా పనిచేసి ప్రస్తుతం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్స్‌కు అధిపతిగా ఉన్న శ్రీ కేశవఅయ్యంగార్ సమావేశానికి అధ్యక్షత వహించారు. సమావేశంలో దాదాపు 900 మంది పెన్షనర్లు పాల్గొన్నారు.

నేడు దేశంలో సాగుతున్న బహుళమైన పునర్నిర్మాణ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిన అవసరం ఉన్నదని శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటించారు. పెన్షనర్లు తాముపూర్వం గడించిన అనుభవాన్ని వినియోగించి ప్రముఖ పాత్ర వహించవచ్చు. ప్రభుత్వం కొద్దిమంది పెన్షనర్లను పిలిచి వారి సేవకు వినియోగించుకొనవచ్చు. వారు దేశానికి ప్రజలకు సేవచేయటానికి ఎన్నో మార్గాలున్నాయి అన్నారాయన.

రెవెన్యూ, పి. డబ్ల్యు. డి. ఎక్సైజ్ శాఖలలో పనిచేసి రిటైరైన అధికారులు ఆయా శాఖల వారీగా కమిటీలు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ పరిపాలనలోని లోపాలను ఎత్తి చూపవలసిందిగా శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఒక్క రాష్ట్రంలోనేగాక దేశమంతటా ఈ శాఖలు అవసరమే, వృథా ఖర్చుకు పేరు బడిఉన్నాయి. అనుభవజ్ఞులైన రిటైర్డు అధికారుల అభిప్రాయాలకు విలువ ఉంటుందని కూడా ఆయన అన్నారు.

రాష్ట్ర శాసన సభలో ముఖ్యమంత్రి ప్రకటన

'రిక్రూట్‌మెంట్' సందర్భాలలో తెలుగులో ప్రవేశం లేకపోవటం ప్రతిబంధకంగా పరిగణించబడదని మరోసారి హామీ

హైదరాబాద్, మార్చి 15

తెలుగు భాషా జ్ఞానం లేకపోవటం ప్రభుత్వోద్యోగాలకు అనర్హతగా పరిగణించబడదని నేడు రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హామీ ఇచ్చారు.

అయితే ఉద్యోగంలో చేరిన తరువాత తెలుగు నేర్చుకొనటం అత్యవసరమని ఆయన అన్నారు.

బడ్జెట్ డిమాండ్ల పైచర్చకు సమాధానమిస్తూ, ఉర్దూ భాషకు కూడా తెలుగుతో పాటు సమాన ప్రాధాన్యం ఇవ్వబడుతుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు.

తెలుగుతో పాటు ఉర్దూ భాషకు కూడా సమాన స్థానం లభించగలదని శ్రీ సంజీవరెడ్డి అన్నప్పుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ఉర్దూ తప్ప మరో భాష తెలియని ప్రభుత్వ ఉద్యోగులకు తేలికపనులు ఇవ్వాలని కొందరు సభ్యులు చేసిన సూచనకు సమాధానంగా, వారిని వారి స్థానాలనుండి కదిలించమనీ, ఇంకా మెట్ల విషయంలో గానీ ప్రమోషన్ల విషయంలో గానీ ఇతరులకంటే భిన్నంగా చూడకమని శ్రీ సంజీవరెడ్డి హామీ ఇచ్చారు.

ఇకముందు ఉద్యోగాలలో చేరే వారికి మాత్రమే విద్యార్హతలు వర్తిస్తాయని ఇదివరకు ఉద్యోగాలలో ఉన్నవారికి ఏమాత్రమూ వర్తించవనీ ఆయన అన్నారు.

సర్వీస్‌ల లీనీకరణ

ఆంధ్ర తెలంగాణా సర్వీస్‌ల లీనీకరణ పరిశీలించటానికి ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాల వారు చేసిన సూచనను ముఖ్యమంత్రి తిరస్కరించారు.

ప్రతి విషయానికి ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయాలనటం మామూలైనదనీ, ఈ విధంగా కమిటీలను స్థాపించడం మొదలుపెడితే ఒక్కొక్క రాష్ట్రానికి కనీసం 50 మంది ప్రధాన న్యాయమూర్తులైనా అవసరమవుతారనీ ముఖ్యమంత్రి అన్నారు.

సర్వీస్‌ల లీనీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం సూచించిన పద్ధతి అనుసరించబడుతున్నదనీ, ఏ వ్యక్తికి అన్యాయం జరగకుండా చూడటానికి ప్రతి విషయమూ దృష్టిగా పరిశీలించబడుతున్నదనీ అన్నారు.

ఉద్యోగుల నడవడి

ఉద్యోగస్థులు అధికార గర్వంతో ప్రవర్తిస్తున్నారన్న ఆరోపణలను ముఖ్యమంత్రి ఖండించారు. కేరళలోగానీ, దేశంలో మరో చోటగానీ అధికారులు సమర్థనీయంగా తమ విధులను నిర్వర్తిస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత పరిస్థితులకు అనుగుణ్యంగా అధికారులు ప్రవర్తిస్తున్నారనీ, బ్రిటిష్‌వారి పాలనలో వారి విధానాలకు అనుగుణ్యంగా ప్రవర్తించారనీ, ఇప్పుడు భారత ప్రభుత్వ విధానానికి అనుగుణ్యంగా వ్యవహరిస్తున్నారనీ అన్నారు.

ప్రభుత్వం మారినప్పుడుగాని, అధికారంలో ఉన్న పార్టీ మారినప్పుడుగానీ ఉద్యోగులందరినీ మార్చటం అసమంజసమన్నారు.

అధికారులపై చేయబడిన ఆరోపణలను ప్రస్తావించి, ప్రతి పక్షాలవారుకానీ, ఇతరులుగానీ ఎవరు చేసిన ఫిర్యాదులైనా విచారింపబడగలవని ముఖ్యమంత్రి అన్నారు.

గవర్నరుకు, ఆయన సిబ్బందికి చేయబడిన ఖర్చును ముఖ్యమంత్రి సమర్థించారు.

విగ్రహం లేని దేవాలయం

రాష్ట్రంలో గవర్నర్ పదవి రద్దు చేయాలని ప్రతిపక్షాలవారు చేసిన సమర్థను ప్రస్తావించి ఈ సమర్థ "గుడిలో దేవుని విగ్రహం లేదురని" అడిగినట్లున్నదన్నారు. గుడిలో దేవుని విగ్రహానికి ఎలా ప్రాముఖ్యం ఉన్నదో అదే విధంగా రాష్ట్ర గవర్నర్‌కు కూడా ప్రాముఖ్యమున్నదన్నారు.

మార్చి 27 న తెలంగాణా ప్రాంతీయ కమిటీ ఎన్నికలు

హైదరాబాద్, మార్చి 15

తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఎన్నికలు మార్చి 27 వ తేదీన జరుగుతవి.

రాష్ట్ర అసెంబ్లీ కార్యదర్శి ప్రాంతీయ కమిటీ కార్యదర్శిగా కూడా ఉంటారు.

ఈ ప్రాంతీయ కమిటీ తెలంగాణా ప్రజలహక్కులను సంరక్షిస్తుంది. భారత రిపబ్లిక్ అధ్యక్షుని ఆదేశాను సారం ఈ సంస్థ స్థాపించబడుతున్నది.

తెలంగాణా నుంచి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైన సభ్యులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు.

సాంఘిక సంబంధమైన సమస్యలూ, ఆరోగ్యము, విద్య మొదలైన సమస్యలను తెలంగాణాకు సంబంధించిన వాటిని ఈ కమిటీ చర్చిస్తుంది. ఆర్థిక బిల్లులకు సంబంధించిన విషయాలను కమిటీ చర్చించ వీలులేదు.

పంచాయతి సభ్యుల గడువు పొడిగింపు

స్థానిక పరిపాలనా మంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 15

పంచాయతులలోని సభ్యుల గడువును మూడేళ్ళ నుంచి ఐదేళ్ళ వరకు పెంచటానికి ప్రభుత్వం సంకల్పించినదని స్థానిక పరిపాలన మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు నేడు రాష్ట్ర అసెంబ్లీలో అన్నారు.

ఉభయ ప్రాంతాలకు సంబంధించి సమిష్టి పంచాయతీ బిల్లు త్వరలోనే సభలో ప్రవేశపెట్టబడుతుందనీ, పదవీ కాలానికి సంబంధించిన గడువు పొడిగింపు ప్రస్తుత సభ్యులకు కూడా చెల్లుతుందనీ ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, మార్చి 15

కేరళ మహాకవి వల్లథోల్ మరణించినందుకు కేంద్ర సాహిత్య అకాడమీ ఈ రోజున సంతాపాన్ని ప్రకటించినది.

ఉప ముఖ్యమంత్రి పదవి:

'అవసరం అనుకుంటే ఆలోచించటానికి సంసిద్ధుడనే'

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 15

ప్రాంతీయప్రాతిపదికపై అభివృద్ధి సంఘాలను నెలకొల్పటం వల్ల అభివృద్ధికి బదులు ప్రాంతీయ తత్వాలు మరింత దెబ్బకొట్టబడతాయని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేడు రాష్ట్ర అసెంబ్లీలో అన్నారు.

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోరాయలసీమ నిమిత్తం ఒక ప్రత్యేక అభివృద్ధి సంఘం ఉండేదనీ, ఐతేఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన వెంటనేఅదిరద్దుచేయబడినదనీ ఆయన అన్నారు. అందు మూలంగా రాయలసీమ అభివృద్ధికి ఎమీదెబ్బతగలదనీ, ముప్పై యేళ్ళనుంచి ఏర్పడిన వెనుకపడినతనంఅనే అగాధాన్ని రాబోయే మూడేళ్లలో త్వరితగతిని ఎంతో అభివృద్ధిని సాధించినదనీ ముఖ్యమంత్రి వివరించారు.

ప్రాంతీయ తత్వాన్ని విడనాడాలన్న తన విజ్ఞప్తిని మరొక సారి సాగించి 'తెలంగాణా తత్వం,' రాయలసీమ తత్వం' మొదలైన ప్రాంతీయ తత్వాలకు స్వస్తి చెప్పాలనీ, రాష్ట్రం అంతా ఒకటే అన్న భావంతో సమిష్టి క్షేమంకోసం కృషిచేయాలనీ ఆయన అన్నారు.

"తెలంగాణా అన్నివిధాల అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ఎంతో ఆసక్తితో నిరీక్షిస్తున్నది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలవలెనే తెలంగాణా కూడా అభివృద్ధి చెందటానికి ఎంతో తీవ్రతరమైన కృషి పోత్సాహం అవసరం అన్న విషయం ప్రభుత్వానికి తెలుసు" అని అన్నారు శ్రీ సంజీవరెడ్డి.

ఉప ముఖ్యమంత్రి అనవసరం అని అప్పట్లో నిర్ణయించాం. తెలంగాణా నాయకులు కూడా అనవసర మేనని అన్నారు. వారు కనుక ఇప్పుడు ఒకవేళ ఆ అభిప్రాయాన్ని మార్చుకొని అది అవసరమే అని భావిస్తున్నట్లయితే దానినిగూర్చి ఆలోచించటానికి తాను సంసిద్ధుడనే అని కూడా శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

శాసన సభలలో హరిజనులకు ప్రాతినిధ్యం

హామీపై లోక్‌సభలో తీర్మానం ఉపసంహరణ

న్యూఢిల్లీ, మార్చి 14

లోక్‌సభలోనూ, రాష్ట్ర శాసన సభలలోనూ ఇంకా 10 ఏళ్ళ వరకు స్థానాలను ప్రత్యేకించాలని పార్లమెంటును కోరే అనధికార తీర్మానం ఈరోజున లోక్‌సభలో ఉపసంహరించుకొనబడింది. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఇచ్చిన హామీని పురస్కరించుకొని తీర్మాన ప్రతిపాదకుడు తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు

ఉత్తర ప్రదేశ్ విధాన సభ నుంచి సోపలిస్టుల నిష్క్రమణ

వాయిదా తీర్మానాన్ని స్పీకరు అనుమతించ నందుకు

లక్నో, మార్చి 15

తమ పార్టీ నాయకుడు శ్రీ రాజ్ నారాయణ ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ శ్రీ ఎ.జి. షేర్ నిరాకరించినందుకు నిరసనగా ఉత్తర ప్రదేశ్ విధాన సభలో ఈ రోజున సోషలిస్టు సభ్యులు యావన్మంది సభ నుంచి నిష్క్రమించారు.

తీర్మానం ఐదుగురు సోషలిస్టుల అరెస్టుకు సంబంధించినది. మార్చి 20,21 వ తేదీలలో జరుగనున్న పార్టీ రాష్ట్ర మహాసభ నిమిత్తమై ప్రచారానికి వెళ్ళగా జనూపద్ద వారిని పోలీసులు అరెస్టు చేశారట.

ఐతే హోమ్ మంత్రి శ్రీ త్రిపాఠీ విచారించిన ప్రకారం ఆరోజున వారు పెద్ద పెద్ద లౌడ్‌స్పీకర్‌లు పెట్టిఆదరిబాదుల్లో రెవెన్యూ మంత్రి ప్రసంగిస్తున్న ఒక సభను విచ్ఛిన్నంచేయటానికి ప్రయత్నించినందువల్ల వారు అరెస్టు కాబడ్డారు.

యుద్ధ చర్యలకు రోదసి నిషేధం

రష్యా క్రొత్త ప్రతిపాదనలు

మాస్కో, మార్చి 15

అంతరిక్షాన్ని యుద్ధ చర్యలకు వినియోగించకుండా నిషేధించటం, పదేశాలలో సైనిక స్థావరాలను రద్దుచేయటానికి సంబంధించి సోవియట్ యూనియన్ ఈ రోజున ఒక చతుస్సూత్ర ప్రణాళికను ప్రతిపాదించినది.

(1) అంతరిక్షాన్ని యుద్ధ చర్యలకు వినియోగించకుండా నిషేధించటం, రాకెట్లను గాని, ఉపగ్రహాలను గాని అంతా అంగీకరించిన ఒక అంతర్జాతీయ కార్యక్రమం క్రింద మాత్రమే ప్రయోగించటం.

(2) ఇతర దేశాలలోని విదేశస్థావరాలన్నిటినీ-ముఖ్యంగా యూరప్, మధ్య ప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికాలలోని వాటినిరద్దుచేయటం.

(3) పై రెండింటిని అచరణలోకి తెచ్చే విషయంలో తగిన అజమాయిషీకిగాను ఐక్యరాజ్య సమితి అధ్వర్యంక్రింద ఒక అజమాయిషీ సంఘాన్ని ఏర్పాటు చేయటం.

(4) అంతరిక్షపరిశోధనల్లో అంతర్జాతీయ సహకారానికిగాను క్రొత్తగా మరొక ఐక్యరాజ్యసమితి సంఘాన్ని ఏర్పాటుచేయటం. అంతర్జాతీయ భూపదార్థ విజ్ఞాన సంవత్సరం కార్యక్రమం క్రింద ప్రస్తుతం సాగించబడుతున్న పరిశోధక కృషిని ముందుకు సాగేటట్టు శాశ్వత ఏర్పాటు జరగాలని నాలుగో అంశంలో రష్యా వివరించినది.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్రీ సుభాగ్ సింగ్?

న్యూఢిల్లీ, మార్చి 14

పూర్వం కాంగ్రెసు పార్లమెంటరీ పక్షానికి కార్యదర్శిగా పనిచేసిన డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ ఎమ్.పి. అఖిల భారత కాంగ్రెస్ సంఘం మూడవ ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారని ఇక్కడ లాబీ వార్తలవల్ల తెలుస్తున్నది.

ప్రస్తుతం ఇద్దరు ప్రధాన కార్యదర్శులు మాత్రమే ఉన్నారు. వీరు శ్రీమాన్ నారాయణ్, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారులు.

మూడవ కార్యదర్శి స్థానం ఇప్పుడు భర్తీ చేయబడుతున్నది.

ప్రస్తుతం శ్రీమాన్ నారాయణ్, శ్రీ అల్లూరి ఇరువురూ బబ్బుపడటంవల్ల వారి విధులను పూర్వ కార్యదర్శి శ్రీ నూతనవాయర్ నిర్వహిస్తున్నారు.

డాక్టర్ సుభాగ్ సింగ్ పేరు పట్టి ప్రముఖ వీహార్ కాంగ్రెస్ నాయకుడు, కాంగ్రెస్ సభ్యుల గౌరవ మర్యాదలను అందుకొన్న వ్యక్తి.

త్వరలో నగరానికి కాశ్మీరు ముఖ్యమంత్రి రాక

హైదరాబాదు, మార్చి 14

త్వరలో హైదరాబాదు రావడానికి కాశ్మీరు ముఖ్యమంత్రి బక్షీ గులాం మహమ్మద్ అంగీకరించారు. కాశ్మీర్ జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. ఎమ్. హామీద్‌ట్రంక్ టెలిఫోన్ ద్వారా అందజేసిన ఆహ్వానాన్ని అంగీకరించారు. త్వరలో నేను ఢిల్లీ వస్తున్నానని, హైదరాబాదు ఎప్పుడు వచ్చేది అప్పుడు తెలుపుతానని కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ హామీద్‌తో చెప్పినట్లు తెలుస్తున్నది.

.....

త్వరలో మూడవ స్పుత్నిక్ విడుదల

మాస్కో, మార్చి 14

సరి క్రొత్త యంత్రాలతో కూడిన మూడవ ఉపగ్రహం త్వరలో అంతరిక్షంలోనికి వదలబడ వచ్చునని ఈ రోజున ఇక్కడ తెలిసినది.

రష్యాచే నిరాయుధీకరణ కమిషన్ బహిష్కరణ

న్యూయార్క్, మార్చి 15

నిరాయుధీకరణ కమిషన్ సమావేశాన్ని "బాయ్‌కాట్" చేయటానికి రష్యా సంకల్పించిందని, మిత్ర రాజ్య సమితిలో రష్యా శాశ్వత ప్రతినిధి శ్రీ ఆర్కడేనాబోలోవ్ నేడుసూచించాడు.

నిరాయుధీకరణపై చర్చలు జరుపటానికి శ్రీ సోబోలోవ్ అభ్యంతరం చెప్పాడని కూడా అమెరికన్ వర్గాల వారు అంటున్నారు.

రష్యా దృష్టిపథం వ్యక్తపరచటానికి శ్రీ సోబోలోవ్, అమెరికా ప్రతినిధి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్, అమెరికా నిరాయుధీకరణ రాయబారి శ్రీ జేమ్స్ వాడ్స్‌వర్త్‌లతో కలుసుకొన్నాడని కూడా పై వర్గాలవారు పేర్కొన్నారు.

పరిష్కర్తృత్వం కార్మికుల పరమ శత్రువు

శ్రీ గిరి ఉద్ఘాటన

బొంబాయి, మార్చి 14

యజమానులకున్నూ, పనివారికిన్ని మధ్య ఉత్పన్నమయ్యే తగాదాల పరిష్కారానికి పరిష్కర్తృత్వయంత్రాంగాన్ని రద్దు చేయాలని ఉత్తర ప్రదేశ్ గవర్నరు శ్రీ వి.వి. గిరి ఈరోజున ఇక్కడ ఉద్ఘాటించారు.

అఖిల భారత ఉత్పత్తిదార్ల సంస్థతన గౌరవార్థమై చేసిన విందులో శ్రీ గిరిగారు ఉపన్యసిస్తూ పరిష్కర్తృత్వ పద్ధతి కార్మిక తరగతికి, యజమానులకుగూడా పరమశత్రువనిఅన్నారు.

దేశంలో ఎచ్చికరాబీ పద్ధతి ఆయా ప్రదేశాలలో పరిష్కర్తృత్వాన్ని నామరూపాలు లేకుండా చేయాలని శ్రీ గిరి పిలుపునిచ్చారు.

ప్రైవేటు వ్యాపారస్తులకు కమ్యూనిస్టు పార్టీలో ప్రవేశం

యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ నిబంధనావళి సవరణ

బెల్‌గ్రేడ్, మార్చి 14

ఇదివరలో దోపిడిదార్లుగా నిందింపబడి, కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వానికి అర్హులు కారని నిర్ణయించబడిన చిన్న తరగతి వ్యాపారస్థులకు పార్టీలో సభ్యత్వమిచ్చే విధంగా, యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ నిబంధనావళి సవరించబడింది.

"ఇతరుల శ్రమను కొల్లగొట్టే వ్యక్తికైనా అనుమతి నిరాకరించారని 1952 లో చేయబడిన పార్టీనిబంధనలు పేర్కొనబడింది. ప్రస్తుతం యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీలో 7,30,000 మంది సభ్యులున్నారు.

యుగోస్లావియా దేశంలో ముగ్గురికి మించకుండా వ్యక్తులనునియమించుకొని చిన్న పరిశ్రమలను, ఎక్కువగా చేనేత పరిశ్రమలను, నిర్వహించటానికి ప్రభుత్వం వ్యక్తులకు అనుమతిస్తుంది.

కొందరు ప్రముఖ కమ్యూనిస్టులు చేనేత పరిశ్రమలను నిర్వహిస్తున్నారనంతర పార్టీలో చేరటానికి అనుమతి నిరాకరించబడ్డారని స్లోవేనియా, బోస్నియాల కమ్యూనిస్టులు చేసిన ఫిర్యాదు ఫలితంగా యుగోస్లావియా కమ్యూనిస్టు పార్టీ తన నిబంధనావళి మార్చింది.

ప్రయివేట్ వ్యాపారస్థులు కార్మికులను నియమించటానికి వీలులేకుండా చర్యలు తీసుకొనటానికి కమ్యూనిస్టు పార్టీ ప్రయత్నిస్తున్నదని ఇదివరలో పకటించబడింది. గనుక ప్రస్తుతం పార్టీ నిబంధనలు సవరించడంవల్ల గొప్ప మార్పేమీ జరగదు.

ప్రయివేట్ వ్యాపారం ద్వారా కొందరు వ్యాపారస్థులు బాగా ధనార్జన చేశారు.

అస్సామ్ బడ్జెట్‌లో 87 లక్షల మిగులు

కొత్త పన్ను లేమీలేవు

షిల్లాంగ్, మార్చి 14

ఆర్థిక శాఖ మంత్రి శ్రీ దేవేశ్వర్ శర్మ 1958-59 బడ్జెటును అస్సామ్ అసెంబ్లీ వారికి నివేదించారు. ఈ బడ్జెటు రూ. 87,40,000/- మిగులు చూపుతున్నది.

రాష్ట్ర ఆదాయం అంచనా రూ. 29,26,58,000/- ఖర్చు రూ. 28,69,18,000/- క్రొత్త పన్నులను విధించే సూచనలేవీ బడ్జెటులో లేవు. ప్రస్తుత పన్నులను ఆధారం చేసుకొని బడ్జెటును తయారు చేశారు

సమస్త చేనేత మిల్లు వస్త్రములకు కేంద్రం
వజైసేల్స్ ఎంపోరియం
కపూర్ చంద్ బిల్డింగ్స్ సుల్తాన్ బజార్, హైదరాబాద్
(A.A.) ఫోన్: 5427

సిద్ధమకరధ్వజము
నరములకు పటుత్వము కండపుష్టి బలమునిచ్చును
స్వర్ణక్రవ్యాదరసము
దీర్ఘకాలాజీర్ణములను పోగొట్టును
MA
ర ఆయుర్వేద నిలయము
బమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా
శాఖ: 4-1-490, ట్రూప్ బజార్, ఆబిడ్ రోడ్

(మిగతా 4వ పేజీలో)

అత్యున్నతమైన
డ్రైక్లీనింగ్.
డార్నింగ
మరియు డైయింగ్
ప్లెషన్స్
ఎలక్ట్రిక్ డ్రైక్లీనర్స్

ఉభయ నగరాలలో చేనేత వస్త్రాలు దొరికే ఏకైక కేంద్రం
ఆంధ్ర హ్యాండ్‌లూమ్ సెంటర్
నాంపల్లి స్టేషన్ ఎదురుగా హైదరాబాద్
మీకు కావలసిన అన్నిరకాల చేనేత వస్త్రాలు అందమైన డిజైన్లలో ఆకర్షణీయమైన రంగులలోను మావద్ద దొరుకును
(Jamsheed)

ధర్మవరం, కంచి, బెంగుళూరు, బెనారెస్
పట్టు చీరెలు
మీకు చీరెల కొరకు
ధర్మవరం సిల్క్ హౌస్
జనరల్ బజారు :: సికింద్రాబాదు
PUBLICITY ARTS

హేవిళంబినామ సంవత్సరం
ఆదివారము, మార్చి 16, 1958
ఫాల్గుణ బహుళ పాడ్యమి
పాడ్యమి ఉ॥ 8-35
శ్రవణం రా॥ 2-35
వర్జ్యం ఉ॥ 7-13 వరకు

ఆంధ్రజనత

ఆదివారము, మార్చి 16, 1958

వెనుకబడిన ప్రజల సంక్షేమం

హరిజనులు, గిరిజనులు, షెడ్యూల్డ్ కులాల సంక్షేమానికి సంబంధించి రాష్ట్ర అసెంబ్లీలో మొన్నటి దినం శ్రీ సంజీవయ్యగారు ప్రవేశపెట్టిన ఖర్చు ప్రతిపాదనలపై చర్చ జరిగినప్పుడు సభ్యుల విమర్శలలోను, వాటికి సమాధానంగా మంత్రిగారు చేసిన ప్రసంగంలోను ప్రత్యేకించి గమనించదగిన విషయాలు అనేకం వెల్లడించబడ్డాయి.

గిరిజనుల ఋణభారాన్ని కొంత తగ్గించటానికిగాను రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఉత్తర్వులను జారీ చెయ్యబోతున్నదని శ్రీ సంజీవయ్యగారు ప్రకటించారు. జిల్లా స్థాయిలో హరిజన సంక్షేమ సంఘాలను స్థాపించటానికి కూడా ప్రభుత్వం యత్నిస్తున్నదని ఆయన అన్నారు. అంతేగాక స్కూళ్లు, కళాశాలల్లో చదువులకు గాను షెడ్యూల్డ్ తరగతులు, షెడ్యూల్డ్ జాతుల పిల్లలకు ఇచ్చే ఉపకార వేతనాలను గిరిజనులు, తదితర వెనుకబడిన తరగతుల విద్యార్థులకుకూడా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసినదనీ, విద్యాభివృద్ధి జరిగినప్పుడే గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందగలరు గనుక రాష్ట్ర ప్రభుత్వం వారి విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తున్నదనీ శ్రీ సంజీవయ్యగారు ఆ సందర్భంలో పదేపదే ఉద్ఘాటించారు.

షావుకార్లు, మార్వాడీలు సాగించే దోపిడీలు, మోసాలనుగూర్చి ప్రస్తావించి గిరిజనుల అభివృద్ధికై ప్రస్తుతం ఆంధ్రలోని శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో పని చేస్తున్న ఆర్థికసహాయ, క్రయ విక్రయ సౌకర్యాల సంస్థను ఆంధ్ర, తెలంగాణాలలోనిఇతర మన్యప్రాంతాలలోకి కూడా విస్తరింప జేయటానికి ప్రభుత్వం నిశ్చయించుకొన్నదని మంత్రిగారు అన్నారు.

హరిజనుల, గిరిజనుల అభ్యున్నతికి పై నిర్ణయాలు అనేకవిధాల తోడ్పడగలవనటంలో ఎంతమాత్రం సందేహంలేదు. అంతేగాక వారి అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సాగిస్తున్న కృషి క్రమేణా ఒక నిర్దిష్ట రూపాన్ని ధరిస్తున్నదనటానికి కూడా ఇది ఒక ప్రత్యక్ష తార్కాణం.

హరిజనులనుగాని, గిరిజనులనుగాని ప్రస్తుతం ఎక్కువగా బాధపెట్టుతున్నది అజ్ఞానంకంటె ఋణభారం అన్న విషయం అంతా ఎరిగినదే. ఒక గిరిజనసభ్యుడు పేర్కొన్నట్టు వారు పండించే ధాన్యాన్ని లేక తదితర వంటళ్లను షావుకార్లు వచ్చి ప్రతిరోజూ అప్పులపేరిట దోచుకొంటున్నారు. ఒకసారి అప్పు తీసుకొన్న తర్వాత షావుకారు దాన్ని ఎట్టి పరిస్థితుల్లో ముగించనివ్వడు కనుక ఈ విషచక్రం జీవితాంతం సాగవలసినదే. ఇట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం వారిఋణ భారాన్ని కొంత తగ్గించటానికి నిర్ణయించుకోవటం అనేకవిధాల హర్షణీయం అనటంలో సందేహం ఎంత మాత్రం లేదు. గిరిజనులకు ఇది ఎంతో మేలు కలుగజేస్తుంది.

ఐతే ఒక సభ్యుడు పేర్కొన్నట్టు హరిజనులు, లేక గిరిజనులు ఎవర్ని ప్రభుత్వం ఉద్ధరించదల్చుకొన్నప్పటికీ వారి కష్టనిష్ఠురాలకు సంబంధించిన విషయాలను పూర్తిగా తెలుసుకొనటం అవసరం. అది జరిగిన తరువాత ఒక నిర్దిష్టమైన పథకాన్ని రూపొందించి కార్యక్రమానికి పూనుకోవాలి. అదేమాదిరి ప్రభుత్వం కల్గజేసిన సౌకర్యాలు ఎంతవరకు అమలు జరుపబడుతున్నదీ, వాటి ఫలితాలు ఏవిధంగావున్నదీకూడాఎప్పటికప్పుడు ప్రభుత్వం తెలుసుకొంటూ ఉండాలి. ఉదాహరణకు అస్పృశ్యతా నివారణ చట్టాన్ని తీసుకొన్నట్టయితే రాష్ట్రంలో అనేకచోట్ల ఇది ఇప్పటికీ ఉల్లంఘించబడటం జరుగుతున్నది. నిజానికి ఇది ప్రభుత్వంలోపం కాకపోయినప్పటికీ జరుగుతున్న విషయాలను కనిపెట్టి తగిన చర్యలు తీసుకొనక పోవటం ప్రభుత్వ లోపమే.

వరంగల్ ఇంజనీరింగ్ కళాశాల
తనపై దుష్ప్రచారం సాగుతున్నదని శ్రీ యతి రాజారావు ప్రకటన

వరంగల్, మార్చి 14

కేంద్ర ప్రభుత్వం స్థాపించదలుచుకొన్న ఇంజనీరింగ్ కళాశాల వరంగల్‌లో స్థాపించరాదని తాను ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రం సమర్పించినట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ వరంగల్ జిల్లా కాంగ్రెస్ సంఘ అధ్యక్షుడు శ్రీ ఎన్. యతిరాజారావు గారు నేడొక ప్రకటన ప్రకటనచేశారు.

ప్రకటన పాఠమిది,

"వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించవద్దని నేను ముఖ్యమంత్రికి విజ్ఞాపనపత్రం సమర్పించినట్లువరంగల్ హైదరాబాదు విద్యార్థులలో దుష్ప్రచారం సాగుతున్నది.

"గత జనవరి 6వతేదీ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇంజనీరింగ్ కళాశాల వరంగల్‌లోనే స్థాపించబడాలని తీర్మానించాము. ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ డి. ఎస్. రెడ్డి, సాంకేతిక విద్య డైరెక్టర్ శ్రీ డి. వి. డి. మూర్తిగారలు వరంగల్ సందర్శించినపుడు కూడా నేనూ, ఇతర జిల్లా కాంగ్రెసు సంఘసభ్యులూ వరంగల్ లోనే కేంద్ర ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల స్థాపించబడాలనే విజ్ఞాపన పత్రాలు సమర్పించాము. నేను హైదరాబాద్ వెళ్ళినపుడు, వరంగల్‌లోనే కేంద్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాల స్థాపించ బడగలదని ముఖ్యమంత్రి కర్నూల్‌లోచేసిన ప్రకటనను దృఢ పరచవలసిందిగా ఆయనను కోరాను.

"ఈవార్తలు వరంగల్ ఇంజనీరింగ్ కాలేజీ కమిటీకి కూడా తెలియపరిచాను. వరంగల్‌లోనే ఇంజనీరింగ్ కళాశాల స్థాపించబడాలని మొదటి నుండి నేను కృషిచేశాను.

"కొందరు నాపై చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని నేను విద్యార్థులకు మరొకసారివిజ్ఞప్తిచేస్తున్నాను".

.....

కరీమ్‌గంజ్, (అస్సామ్)
మార్చి 14

సుర్మానదికి అనుకొని ఉన్న భారత పశ్చిమ సరిహద్దులలో నూర్పు పాకిస్తాన్ వైపు నుంచి మార్చి 11 వ తేదీ నుంచి వరుసగా తుపాకి కాల్పులు జరుగుతుండటం వల్ల ఆ ప్రాంతంలోని ప్రజలంతా భీతావహులై ఉన్నారు.

స్పుత్నిక్కులు, ఐన్‌స్టైన్ సిద్ధాంతం

విశ్వస్వరూపం గురించి తెలుసుకోడం మానవునికి ఆదినుంచీ విషమ సమస్యగానే ఉంటూ వుంది. ఈ విశాల విశ్వంలో ఏయే శక్తులు పని చేస్తున్నాయి? వైశాల్యానికీ, కాలానికీ, భౌతిక పదార్థానికీ గల సంబంధం ఏమిటి? సూర్యుని చుట్టూ నిర్దిష్ట పథాలలో గ్రహాలను పరిభ్రమింప చేస్తున్న అద్భుత శక్తి, ఆ గురుత్వాకర్షణ శక్తి ఎటువంటిది?

విశ్వ నిర్మాణం గురించిన పరిశోధన అంతటినీ ఖగోళ శాస్త్రంలో కాస్మాలజీ, అంటే విశ్వస్వరూప పరిశోధక విభాగం అంటారు. దీని శాస్త్రీయ సిద్ధాంతానికి ఆధారం ఐన్‌స్టయిన్ నిర్వచించినసార్వత్రిక సాపేక్ష సిద్ధాంతం, లేక థియరీ ఆఫ్ జనరలైజడు రెలెటివిటీ. విశ్వ వైశాల్యానికీ, కాలానికీ, భౌతిక పదార్థానికీ మధ్య గలసంబంధాన్ని నిరూపించిన ప్రథమ సిద్ధాంతం ఇదే.

అయితే, విశ్వరహస్యాలను భేదించడానికి ఐన్‌స్టయిన్ సిద్ధాంతాన్ని వినియోగించ గలిగే ముందు, ఆ సిద్ధాంతం చేసిన నిర్ధారణాంశాలు ఎంతవరకూ రూఢి అనేది తేల్చి చెప్పడానికి పరీక్షించవలసి ఉంది. నేటివరకూ శాస్త్రజ్ఞులు ఇవి రూఢి అని తేల్చి చెప్పలేకపోయారు; కారణం, ఈ సిద్ధాంతం నిర్వచించి చెప్పే నిర్ధారణాంశాలను ప్రమాణ పూర్వకంగా నిరూపించి అవునని చెప్పడానికి వీలుండదు; ఆ అంశాలు శాస్త్రజ్ఞులకు అందుబాటుకు రానంత పరమ సూక్ష్మమైనవి.

సార్వత్రిక సాపేక్ష సిద్ధాంతాన్ని ధ్రువపరచడానికి శాస్త్రజ్ఞులు కొత్త

రచన:
ఏ. కె.

పద్ధతుల కోసం వెతకడమానలేదంటే, అందుకు ఇదొక కారణం. ఈ సందర్భంలో మనగ్రహం (భూమి) చుట్టూ తిరగడానికి పంపుతున్న కృత్రిమోపగ్రహాలు చాలా ఉపకరించవచ్చు.

ప్రాథమిక సూత్రాలు

స్పుత్నిక్కులు ఎలా ఉపకరిస్తాయో తెలుసుకుందామని సోవియట్ భౌతిక విజ్ఞాన శాస్త్రజ్ఞులలోముఖ్యుడు, భౌతిక విజ్ఞానశాస్త్ర పరిషత్తు సభ్యుడూఅయిన ఆచార్య విశాలీగింజ్ బర్గ్‌ని చూడ్డానికి వెళ్ళాను. విషయపరిచయం లేనివారికి సార్వత్రికసాపేక్ష సిద్ధాంతంవంటి క్లిష్ట విషయాన్ని తెలియచెప్పడం ఎంత కష్టమో ఆయన మొదట వివరించారు.

"అయినా గ్రహ చాలనాన్నిబట్టి, మనస్పుత్నిక్కులనుబట్టి, ఐన్‌స్టయిన్ సిద్ధాంత నిర్ణయాలను వివరించ గలనను కుంటాను" అన్నారు.

ఆయన చెప్పినసంగతి ఈ క్రింది విధంగాఉంది:

బుధగ్రహం నీచస్థానం (అంటే, గ్రహచాలనంలో సూర్యునికి దూరం కావడం, దగ్గరగారావడం ఉంటుంది. దూరస్థితిని ఉచ్చఅనీ, సమీపస్థితిని నీచస్థితి, లేదా పెరిహీలియన్ అంటారు.) గ్రహపురోగతి దిశలోనే కొద్దికొద్దిగా ముందుకి జరుగుతూఉన్నట్లు, ఒక విలక్షణాన్ని, కిండటి శతాబ్దంమధ్యభాగంలో లెవారియర్ అనే ఒక ఫ్రెంచి ఖగోళ శాస్త్రజ్ఞుడు కనిపెట్టాడు. ఇలా ముందుముందుకి జరగడానికి మిగతాగ్రహాల గురుత్వాకర్షణ కారణంకాదు. బుధగ్రహం వర్తుల పథరేఖ ఇలాముందుకు ఎందుకు జరుగుతోందో 1915 వరకూ తెలియనే లేదు. దీనికి కారణం, సార్వత్రిక సాపేక్షసిద్ధాంతంవల్ల బోధపడుతుందని 1915 లో ఐన్‌స్టయిన్ నిరూపించారు.

"అయితే ఉన్నచిక్కు ఏమిటంటే, గ్రహసంచారపథంలో కనపడే ఈ చాంచల్యం అతిసూక్ష్మంగా ఉంటుంది. నిచస్థానం జరుగుతూజరుగుతూ ఒక సున్న చుట్టిరావడానికి, అంటే 3600 పూర్తిచెయ్యడానికి 30 లక్షల సంవత్సరాలు పట్టుతుంది. ఈ నీచస్థానచలనాన్ని కాస్తయినా కనిపెట్టి చూడాలంటే, బుధగ్రహసంచారాన్ని దగ్గిర దగ్గిర 200 సంవత్సరాలకాలం గమనించి లెక్కలు కట్టవలసిఉంటుంది.

"ఇంక మిగతా గ్రహాల విషయంలో ఈ చాంచల్యం మరింత సూక్ష్మంగా ఉంటుంది. అది ఏపాటి ఉంటుందో లెక్కకికూడా ఇంకా తేల్చలేదు" అని ఆచార్య గింజ్‌బర్గు చెప్పారు.

సార్వత్రికసాపేక్ష సిద్ధాంతం చేసిన రెండో నిర్ధారణనికూడా ఇదే విధంగా పరీక్షించి ఇదమిద్ధమని తేల్చడం బహు కష్టం అని ఆయన అన్నారు. ఈ రెండోది ఏమిటంటే, సూర్యునికీ, కాంతి కిరణాలు వక్రించి తీరతాయి అనేది. కాంతికికూడా శక్తి ఉంటుంది కాబట్టే, ఈ వక్రీకరణ సంభవిస్తుందని విషయం ఈ నిర్ధారణకి మూలసారాంశం. కాంతికిశక్తి ఉంది కాబట్టి, పరస్పర గురుత్వాకర్షణ ప్రభావం ద్వారా. కాంతి కిరణాలలోని కొంత పదార్థం సూర్యుడు లేక నక్షత్రాల పదార్థంనేత ఆకర్షించబడుతుంది. ఈ కారణం వల్ల కిరణ వక్రీకరణ సరిగ్గా ఏపాటి ఉంటుందో కొల్చి తెలుసుకుంటే తప్ప అతి దూరాలలో ఉన్న నక్షత్రాల ఖచ్చిత స్థానం నిర్ణయించడానికి ఖగోళ శాస్త్రజ్ఞులకు వారి దూర దర్శిని యంత్రాలు ఉపయోగానికి రావన్న మాట.

"ఐన్‌స్టైన్ సిద్ధాంతంలో మూడో నిర్ధారణ అతిముఖ్యమైనది" అన్నారు ఆచార్య గింజ్ బర్గ్. "దీన్ని పరీక్షించి తేల్చడం మరీ కష్టం. ఇది ఏమిటంటే,- నక్షత్రాల నుంచి భూమికి వచ్చేకాంతి తరంగాలూ, ధ్వని తరంగాల చలన వేగం గురుత్వాకర్షణ ప్రభావానికి లోనై మారిపోతుంది అని, ఈ మార్పు విశ్వవిస్తృత పరిధిలో ఏ మాత్రం ఉంటుందో నిర్ణయించడం శాస్త్రజ్ఞులకు ఇంతవరకూ సాధ్యంకాలేదు."

దీనికెందుకింత ప్రాముఖ్యం

ఐన్‌స్టైన్ సిద్ధాంతంలో చెప్పిన నిర్ధారణ సూత్రాలు పరీక్షకు అందుబాటు కానంత సూక్ష్మమైనవైనప్పుడు, ఈ సిద్ధాంతానికి ఇంత ప్రాముఖ్యం ఎందుకిస్తున్నారు అని ఆయన్ని ప్రశ్నించాను.

"అలాకాదు, ఆ నిర్ధారణల ప్రభావం చాలాఎక్కువ" అని ఆయన జవాబిచ్చారు. "మన సౌరకుటుంబానికి సంబంధించి నంతవరకూ అవి అతి అల్పంగానే ఉన్నాయి. కాని బ్రహ్మాండమైన ఈ విశ్వపరిధిలో వాని ప్రభావం పూర్తిగా కనపడుతుంది, ఈ విశాల విశ్వంలో సౌరకుటుంబం ఎంతఉందని- ఇండుబిందెలో నీటిచుక్కతో సమానం.

"మన సౌరకుటుంబం ఎంత అల్పమైనదో ఖగోళశాస్త్రరీత్యా ఒక ఉదాహరణ చెపుతాను. సూర్యునినుంచి కాంతి భూమికి చేరుకోడానికి ఎనిమిది నిమిషాలు పట్టుతుంది. శక్తివంతమైన దూరదర్శిని యంత్రంలోచూస్తే నక్షత్ర కాంతి కిరణాలు మనభూమికి చేరుకోడానికి అనేక శతకోట్ల సంవత్సరాల కాలం పట్టుతుంది. సౌరకుటుంబానికీ, విశాల విశ్వానికీ దూరాలలో అంత అంతరంఉంది. ఉన్న పరిస్థితులలో ఐన్‌స్టయిన్ నిర్ధారణలు మనం అతి సూక్ష్మంగా కొల్చి తెలుసుకో గలిగే వరకూ విశ్వరహస్య పరిశోధనలో మనం సార్వత్రిక సాపేక్షసిద్ధాంతాన్ని వినియోగించుకోలేము."

"మరి ఇంక ఎలాపరీక్షించడం?"

"కృత్రిమోపగ్రహాలద్వారా ఐన్‌స్టయిన్ సిద్ధాంతాన్ని పరీక్షించడానికి ఇవి చక్కగా పనికివస్తాయి."

స్పుత్నిక్కులు ఉపయోగపడతాయి

గ్రహమార్గ వలయ చాలనకోణం చూసినట్లయితే, గ్రహోళకంటె స్పుత్నిక్కులకు ఈకోణం బాగా పెద్దదిగా ఉంటుందనీ, బుధగ్రహంకంటె స్పుత్నిక్‌కి ఈకోణం బహుశా 30 రెట్లుకండవచ్చు ననిఆచార్యగింజ్ బర్గుచెప్పారు. మొదట స్పుత్నిక్‌ల సహాయంతో భూమి ఆకారాన్ని నిర్దుష్టంగా నిర్ణయించి, భూమిలో పదార్థ భార వైవిధ్యాన్ని పరిశీలించి తెలుసుకుంటే, చంద్రుని గురుత్వాకర్షణ ప్రభావమూ, భూమి వాతావరణ ప్రభావము స్పుత్నిక్‌ల గమనం పై ఏ విధంగా ఉంటుందో నిర్ణయించినట్లయితే, ఆ పైన ఈ స్పుత్నిక్‌లు సార్వత్రిక సాపేక్ష సిద్ధాంత నిర్ధారణలను పరీక్షించడానికి సాధన మౌతాయి.

"అయితే, చిన్న పరిధిలో సాపేక్ష సిద్ధాంతంలోని మూడో నిర్ధారణని పరీక్షించడానికి స్పుత్నిక్కులను వినియోగించవచ్చు. స్పుత్నిక్కులనుంచి వచ్చే రేడియో ధ్వని తరంగ వేగం పైన భూమి గురుత్వాకర్షణ ప్రభావం ఏవిధంగా ఉంటుందో పరిశోధించి తెలుసుకోవచ్చు" అని ఆయన చెప్పారు.

"ఐన్‌స్టయిన్ మహాసాహసంతో చేసిన మరొక నిర్ధారణని కూడా పరీక్షించడానికి స్పుత్నిక్కులు చాలా ముఖ్యం. ఆ నిర్ధారణ ఏమిటంటే, కాల నిర్ణయ ప్రమాణం వేగం పైన ఆధారపడి వుంటుందని, ఐన్‌స్టయిన్ 1905లో చేసిన పరిమిత సాపేక్ష సిద్ధాంతం ప్రకారం. విస్తృత విశ్వాకాశంలో ఒక వస్తువు సంచార వేగం వృద్ధి అవుతున్న కొద్దీ, దానికి సంబంధించినంత వరకూ కాలం మందగించినట్లుంటుంది. అయితే, దాని వేగం దాదాపు కాంతి కిరణ వేగంతో సమానంగా అంటే, సెకనుకు మూడు లక్షల కిలోమీటర్లు వేగంతో సమానమైనప్పుడే, ఈ కాల ప్రమాణ సంకోచం సంభవిస్తుందనే మాట నిజమే. విశ్వయాన వాహనం ఒకటి కాంతి కిరణ వేగంలోపదింటలొమ్మిది వంతులు వేగంతో ప్రయాణం చేస్తూ ఉంటే అనుకుంటే, ఆ వాహనంలో ఉండేవారికి కాలం భూమిపై కంటె సగం వేగంతో మాత్రమేనడుస్తూ ఉంటుందన్నమాట. అంటే, భూమిపైన మన లెక్కప్రకారం విశాల విశ్వంలో ప్రయాణంచేసేవారి ఆయుర్దాయం పెరిగి పోతుందన్న మాట. అయితే, ఆసంగతి ఆ ప్రయాణం చేసేవారికి తెలియదు.

"సెకనుకి ఎనిమిది కిలోమీటర్లు చొప్పున ప్రయాణంచేసే స్పుత్నిక్‌లకు 'కాలప్రమాణం సంకోచం' బహు అల్పం. అవి ఏడాదిపాటు ఎగిరితే, తేడా సెకనులో అనేక సహస్రాంశం కంటె మించి ఉండదు" అని ఆయన చెప్పారు.

రేడియోధ్వని తరంగ వేగంలో మార్పును, కాలప్రమాణ సంకోచాన్నీ, కణాల వేగాలూ, అణువుల వేగాలూ కొలిచే యంత్రాల సహాయంతో కొల్చి నిర్ణయించవచ్చునని ఆచార్య గింజ్‌బర్గు అన్నారు. ఈ విధంగా ఖగోళశాస్త్రజ్ఞులు ఇంతవరకూ నిరూపించలేకపోయిన మూడో నిర్ధారణని, అంటే సార్వత్రిక సాపేక్ష సిద్ధాంతంలోని మూడో నిర్ధారణని పరీక్షించి తేల్చడానికి వీలుంటుందన్నారు.



రమణీయమైన దృశ్యాలు: రంజకమైన జీవితం

హిమాచ్ఛాదితమైన కలులోయ ప్రాంతంలోని ఒక పురాతన దేవాలయపు ఆవరణలో ఒక గ్రామపంచాయతీ సభ్యులు సమావేశమై తమ గ్రామానికి సంబంధించిన సమస్యలను చర్చించుకుంటున్నారు. పంచాయతీల వంటి ప్రజాసంస్థల ప్రతిష్ఠ దినదిన ప్రవర్ధమానమవుతున్నది. భారత గ్రామాలలో కానవస్తున్న నవచైతన్యానికిది నిదర్శనం.

పాక్, ఇండియా సరిహద్దుల్లో దొంగతనంగా బంగారం రవాణా
ఇప్పటికి 890 మంది అరెస్టు

అమృత్‌సర్, మార్చి 14

ఇండియా, పాకిస్తాన్ సరిహద్దుల్లో బంగారాన్ని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి దొంగతనంగా జేరవేస్తున్నారన్న నేరంపై ఫిబ్రవరి నెలలో మొత్తం 72 మంది అరెస్టు కాబడ్డారు. గత జూన్ నెలనుంచి నేటి వరకు ఐతే మొత్తం 890 మంది అరెస్టు కాబడ్డారు.

వారిని పట్టుకొనే సందర్భంలో పోలీసులు రెండుచోట్ల ఘర్షణపడ్డారు. ఇద్దరు పాకిస్తానీయులు అప్పుడు చని పోయారు, ఒక సంఘర్షణలో పాకిస్తాన్ నుంచి వచ్చి నలుగురిలో ఒకరు భారత సరిహద్దుల్లో చంపబడగా ఇద్దరు పాకిస్తాన్ పోలీసులచే ఆవలి వైపున చంపబడ్డారు. గత నెలలో మొత్తం 17 వేల రూపాయలు విలువ చేసే బంగారం పట్టుబడినది. గత ఎనిమిది నెలల్లో ఐతే మొత్తం 18 లక్షల రూపాయలు విలువ చేసే బంగారం పట్టుబడినది.

మహాకవి వల్లథోల్ మృతి
సంగీత నాటక ఎకాడమీ సంఘం

త్రిచూరు, మార్చి 14

కేరళ ఆస్థానకవి, కథకళి ఉద్ధారకులలో ఒకరైన శ్రీ వల్లథోల్ నారాయణ మీనన్ భౌతిక కాయానికి భారత సచివాలయం ముందు ఉన్న కేరళ కళా మండలం ఆవరణంలో నేటి సాయంత్రం ఐదున్నర గంటలకు అంత్యక్రియలు జరుపబడినవి. కేరళ ఆర్థిక మంత్రి శ్రీ అచ్యుతమీనన్‌తో సహా అనేక మంది పెద్దలు, చిన్నలు అంత్యక్రియలలో పాల్గొన్నారు.

కేంద్ర సంగీత నాటక ఎకాడమీ ఈ రోజున ఢిల్లీలో సమావేశమై శ్రీ వల్లథోల్ మృతికి సంతాపం ప్రకటించనది, మహాకవి సంస్మరణార్థం ఆయన పట్ల గౌరవసూచకంగా ఎకాడమీ కార్యాలయాన్ని రేపు మూసివేస్తారు.

కర్నూలు జిల్లాలో స్కూల్ పాకలు దగ్ధం

కర్నూల్, మార్చి 14

కర్నూల్ జిల్లాలోని అల్లగడ్డ హైస్కూల్‌కు చెందిన వాలుగు పాకలు తగులబడిపోయినవని ఇక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు ఈ పాకలు ఉపయోగించబడుతున్నవి. బుధవారం నాడు 168 మంది విద్యార్థులు ఈ పాకలలోనే పరీక్షా ప్రశ్నలకు సమాధానాలు వ్రాశారు. అయితే ఆ మరునాడు మామూలుగా పరీక్షా సమయానికి విద్యార్థులు రాగా అక్కడ పాకలు లేవు.

తాలూకా ఆఫీసు వరండాలలోనూ హాళ్ళలోనూ ఆత్యవసరమైన ఏర్పాట్లు చేసి పరీక్షలు జరిపారు.

గోడ విరిగి ముగ్గురు కార్మికులకు గాయాలు
చిక్కడపల్లిలో దుస్సంఘటన

హైదరాబాద్, మార్చి 14

ముషీరాబాద్ మండల కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ వి. సోమలింగంగారు ఈ విధంగా వ్రాస్తున్నారు.

నిన్న సాయంత్రం 4 గంటలకు చిక్కడపల్లిలో ఒక ఇంటిపని చేస్తున్న కార్మికులపై గోడ విరిగి పడటంవల్ల ఇద్దరు స్త్రీలకు, ఒక మగవానికి తీవ్రమైన గాయాలు తగిలాయి. వారు ఇరువురిని వెంటనే హాస్పటల్‌లో జేర్చారు. రోజు కూలి చేసుకొని బ్రతికే కార్మికులు కావటంవల్ల ఈ విపత్తు కారణంగా వారి కుటుంబాలలోని వారంతా ప్రస్తుతం తిండిలేక పస్తు పడుకొంటున్నారు. ఇంటి యజమానిగాని, కంట్రాక్టరుగాని ఆ కుటుంబాల వారికి తగిన సహాయం చేయాలని ముషీరాబాదు మండల కాంగ్రెసు కమిటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నారు.

దొగ్గుగని పనివారల ప్రావిడెంటు ఫండు

న్యూఢిల్లీ, మార్చి 14

అన్నిరకాల దొగ్గుగని పనివారు ఒకేరేటున ప్రావిడెంటుఫండును చందా చెల్లించడానికి వీలుగా దొగ్గుగనుల ప్రావిడెంటుఫండు పథకం సవరించబడినది. తమకు ముట్టే మొత్తం ఆదాయములో నూటికి 6 1/4 వంతుల రేటును దొగ్గుగని పనివారు యికనుంచి ప్రావిడెంటు ఫండు చందా చెల్లించవలసి ఉంటుంది.

భారతదేశంలో కళాపీఠాలు:

న్యూఢిల్లీ సెంట్రల్ మ్యూజియం

కళారంగంలోనూ, చారిత్రక పరిశోధనా రంగంలోనూ అభిరుచికల విద్యార్థులకు వివిధదేశాల సంస్కృతులను గురించీ, ఆయాదేశాల నాగరికతలలో వచ్చిన పరిణామాలను గురించి తెలుసుకోవడంకంటే ఇష్టమైనవిషయం మరొకటి ఉండదు. అలాంటివారికి న్యూఢిల్లీలోని సెంట్రల్ ఏషియన్ మ్యూజియం కన్నులపండువే. మధ్యఆసియాలో క్రీస్తుశకం ప్రారంభంలో విలసిల్లిన నాగరికతలను వర్ణించే ప్రాచీన వస్తువులెన్నో అందులోవున్నాయి. భారత, చైనీస్, ఇరానియన్, గ్రీకు సంస్కృతులు, నాగరకతల మేలుకలయిక మధ్య ఆసియాలో ప్రతిబింబించింది.

న్యూఢిల్లీలోని సెంట్రల్ ఆసియన్ మ్యూజియం 1929 వ సంవత్సరంలో స్థాపించబడింది. భారతప్రభుత్వం పనుపున యీ శతాబ్దపు ప్రారంభంలో చైనీస్ టర్కిస్తాన్‌లో మూడుసార్లు పర్యటించి, చారిత్రక పరిశోధనలుజరిపి వచ్చిన సుప్రసిద్ధబిటిషు, ఇండియన్ పురావస్తు శాస్త్రజ్ఞుడు సర్ ఆరెల్ స్టైయిన్ తెచ్చిన అమూల్య కళాఖండాలెన్నో యీమ్యూజియంలో ఉన్నాయి.

ఆసియా దేశపు అంతర్ హృదయంగా వాసికెక్కిన చైనీస్ టర్కిస్తాన్ తూర్పునుంచి పశ్చిమంవరకూ 150 వందల మైళ్ళూ, ఉత్తరం నుంచి దక్షిణం వరకూ అరు వందల మైళ్ళు విస్తరించి ఉంది చుట్టూ ఉన్నత పర్వత శ్రేణులున్నాయి.

చైనాను ఇరాన్‌తోనూ, ఇండియాను ఇతర దేశాలతోనూ కలిపే వ్యాపారమార్గాలూ, ఉత్తరాన కాచ్చ్ కరశహర్, టర్‌ఫన్‌లవరకూను, దక్షిణాదిన యార్‌ఖండ్, ఖోటాన్, నియా, మిరాన్‌ల మీదుగానూ గల వాణిజ్య మార్గాలు చైనీస్ టర్కిస్తాన్ మీదుగా వెడుతున్నాయి.

భౌగోళికంగా యీ ప్రాంతానికిగల ప్రత్యేకత దృష్ట్యా, అక్కడ భారత, చైనీస్, ఇరానియన్, గ్రీకు నాగరికతలు మేళవించి వాటి మేలు కలయిక ప్రతిబింబించింది. కుండలూ, వస్త్రాలూ శిల్పాలూ, చిత్రాలూ - వీటి అన్నింటిలో వాటి నాగరికతాప్రభావం, వివిధ సంస్కృతుల మేళవింపూ కనిపిస్తూనే ఉంటుంది.

1901వ సంవత్సరంలో సర్ ఆరెల్ స్టైయిన్ టక్లామకాన్ ఎడారిలో సైరుతిదిక్కునగల ఖోటాన్ వద్దనే ముఖ్యంగా పరిశోధనలు సాగించారు. ఆ ఎడారిలో తూర్పు ముఖంగాపోతూ, 1906 వ సంవత్సరం నాటికి టాసీహు అంగ్ అనే బౌద్ధ యాత్రికా కేంద్రాన్ని చేరుకున్నారు. "వేయిబుద్ధభగవానులగుహాలయాలు" గా ప్రసిద్ధి చెందినవాటిని కనుగొన్న తొలి పాశ్చాత్య పరిశోధకులలో సర్ స్టైయిన్ ఒకరు. అక్కడేగల ఒక బౌద్ధ విహారంలో ఎన్నో అమూల్యమైన ప్రాతప్రతులతో కూడిన ఒక గ్రంథాలయం ఉంది. పట్టుపై ఎన్నో చిత్రాలు రచింపబడి ఉన్నాయి. న్యూఢిల్లీలోని సెంట్రల్ ఏషియన్ మ్యూజియమ్‌లో ఇప్పుడు ఇవి ఒక ప్రత్యేక ఆకర్షణ.

ఇక, తన రెండవ పర్యటన సందర్భంలో సర్ ఆరెల్ స్టైయిన్ ఖోటాన్ వద్ద, దొమోకో, నియాలవద్ద మరికొన్ని పరిశోధనలు సాగించారు. వారికిక్కడ సంస్కృత భాషలో రచింపబడిన ఎన్నో ప్రాతప్రతులు దొరికాయి ఖరోష్ఠి లిపిలో రచింపబడిన కొయ్య పళ్లెములూ కూడా దొరికాయి. ఇవన్నీ కూడా యీ మ్యూజియంలో మరొక ప్రధాన విభాగంలో ప్రదర్శించబడ్డాయి.

తన మూడవ పర్యటన సందర్భంలో అంటే 1913 లో సర్ ఆరెల్ స్టైన్ వరకూ వెళ్లి అక్కడ సువిశాలమైన ఒక బౌద్ధవిహారపు శిథిలావశేషాలలో అతి సుందరమైన కుడ్య చిత్రాలను ఆయన చూడగలిగారు. ఆ చిత్రాలు ఇప్పుడు న్యూఢిల్లీలోని యీ సెంట్రల్ మ్యూజియమ్‌కు నూతన శోభను అలరారుస్తున్నాయి.

కారాఖోజ్, యఘ్నోబ్‌లలో బౌద్ధ విహారాలలో ఒకప్పుడు భాగంగా విలసిల్లిన కుడ్య చిత్రాలపై భారతీయ ప్రభావం కనిపిస్తూనే ఉంది. వీటిలో ఒక చిత్రం యీ మ్యూజియంలో కేంద్ర మందిరంలో ఒక గోడపై సగం భాగాన్నంతనూ ఆవరించింది. బుద్ధుని తన విశ్వరూపాలు మొదలు విచారవదులయిన లోకాలనూ, చక్రవర్తులూ చేరి ఉండడం ఆ చిత్రంలో చిత్రీకరింపబడింది.

అందమైన బొమ్మలు చిత్రించిన పట్టు తెరలు యీ మ్యూజియంలో మరొక ఆకర్షణ. ఇవి సకరకాల రంగులలో ఉన్నాయి. అయితే, ఆ రంగులు యిప్పుడు,ఆపట్టు తెరలులు ఇప్పుడు వెలిసి పోయినట్లు కనిపిస్తాయి. ఆవలోకితేశ్వరుని రూపంలో బుద్ధుని చిత్రాలు ఆ తెరలపై గీయబడ్డాయి.

వీటికి తోడు యీ మ్యూజియంలో కొయ్య విగ్రహాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఇప్పటికీ అవి ఎంతో అందంగా కనిపిస్తున్నాయి.

ఈ మ్యూజియములో యీ పురావస్తు సంపదను చూసిన

తెలుగు కాపురాల్ల

డిప్టీ కలెక్టర్ గారి

అభిప్రాయము 20-2-57 తేదీ డాక్టర్ లుఖ్మాన్ నేత్ర చికిత్స నిపుణునితో నా కంటి పరీక్ష చేయించి ఒక కంటిపోడు తీసుకొని వారి ప్రఖ్యాత పనితనమును రుజువు చేసికొని, వెలలో కూడా ఎలాటి మోసం లేదని గమనించిన. వీరి షోరూం "జనతా ఆప్టిక్స్" నిజాంపాపారోడ్ వంటి మంచిపోట వీరి యేర్పాట్లు బహు బాగుగా నున్నవి డాక్టర్ గారు చాల దినము లనుండి నేత్ర రోగుల సేవచేయు చున్నారు. వీరి ప్రఖ్యాతి దినదినము అధిక మగుచున్నది ఇందుకు వీరి అనుభవము, నైపుణ్యము మరియు కార్యదక్షతలే కారణము.
తేదీ 20-6-57
(Khan & Sons)

ఆఖరి 7 వారం

నర్గిస్, బలరాజ్ సాహ్ని, పద్మిని, బలరాజ్ సాహ్ని జేఎన్. పృథ్వీరాజ్, మనోహర్ కృష్ణ

దీపక్ హైదరాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-30, 9-30

— నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్ —

(Cima)

✻ ఆకర్షణీయమైన సరికొత్త స్టాకు ✻

స్త్రీలకు కావలసిన

బనారసి చీరలు

మొదలైనవి, ఇంకా పురుషులకు కావలసిన అన్ని రకములైన బట్టలు వచ్చినవి

మా షో రూముకు వచ్చి ఒకసారి చూడండి

ఆర్. ఆర్. గోపాల్

పత్థర్ గట్టి, ఫోన్: 4854 హైదరాబాద్

(Khan & Sons)

సర్ హింద్ (పంజాబ్) జిల్లా పిచ్చివాండ్లకు శుభవార్త!

నా బంధువు ఒకాయన చాలా రోజుల నుంచి పిచ్చితో బాధపడుతున్నాడు రాజ వైద్య పండిట్ మనోహర్ లాల్ మిస్రా శివలీగంజ్, పిచ్చిఆసుపత్రి, చౌక్ మైదాన్ ఖాన్, హైదరాబాద్ దక్కన్ వారిచే చేయించిన 15 రోజుల చికిత్సతో స్వస్థత చేకూరింది. చికిత్సకైన ఖర్చు 15 రోజులకు రు 37-50. మెటల్ ఆయిల్ రు. 4/-.

దేశ్ రాజ్ కర్మ, కలక్టర్, సర్ హింద్ రైల్వేస్టేషన్ పంజాబ్

రామేశ్వర్—సికింద్రాబాదు (లాలాగూడా)

గమనిక: సికింద్రాబాదు స్టేషను నుంచి లాలాగూడాకు 52 ఎ బస్సు సౌకర్యం గలదు

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

(Cima) — హైదరాబాద్ రిలీజ్ —

ఆర్.ఎస్.ఎస్. ఉద్యోగుల హత్య

లోక్‌సభలో వాయిదా తీర్మానాల ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 14

ఫరూకాబాద్ పాసింజర్ రైలులో ఆర్.ఎస్.ఎస్. కు చెందిన ముగ్గురు ఉద్యోగులను చంపి ఇన్స్యూర్డ్ పార్సిళ్ళను లూటీ చేసిన విషయంపై, ప్రతిపక్షాలవారు నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టిన 5 వాయిదా తీర్మానాలను స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ తోసిపుచ్చారు.

నేడు పత్రికలలో ప్రకటించబడిన దానికంటె ఎక్కువ సమాచార మేమీ తమవద్ద లేదని రహదారుల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, రైల్వే ఉపమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ గారలు అన్నారు.

ఈ సందర్భంలో సభ్యులుచేసిన విమర్శలకు సమాధానం ఇస్తూ సమాచారం అందినవెంటనే సభవారికి తెలియపరచగలనని శ్రీ షానవాజ్ ఖాన్ అన్నారు.

వీలైనంత త్వరలో సమాచారం అందజేయవలసిందని స్పీకర్ ప్రభుత్వాన్ని కోరారు వారంలోగా సమాచారం అందకపోతే తానే ఈ విషయం ప్రస్తావిస్తానన్నారు. వాయిదా తీర్మానాలను తోసిపుచ్చారు.

బొంబాయి, మార్చి 14

భారత రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు డాక్టరు రాధాకృష్ణన్ నాలుగువారాల పర్యటన నిమిత్తమై లండన్ మీదుగా అమెరికా వెడుతూ న్యూఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో నేటి సాయంకాలం ఇక్కడకు వచ్చారు.

విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భగవాన్ స్వాగతమిచ్చారు.

సింగపూర్, మార్చి 14

ఇండోనీషియా యుద్ధ నౌకలు ఈ రోజున పెకాంగు ఓడరేవుపై బాంబులు కురిపించినవి. ఈ సందర్భంలో అనేక మంది గాయపడ్డారు. అనేక ఇళ్ళు తగలబడి పోయినవి.

వారఫలాలు

16-3-58 నుంచి 22-3-58 వరకు

డి. యస్. పి. శాస్త్రి

ధరలు:— వెండి, బంగారాలు 18 నుంచి మం... వస్త్రాలు 18 నుంచి మంది. నూనెలు, వేరుశెనగ పప్పు ఒడుదుడుకుగా ఉండును. ధాన్యాలు, అపరాలు మెల్లిగా పెరుగుదలగా ఉండును.

మేషం

(అశ్విని; భరణి; కృత్తిక 1)

ఈ వారంలో మీకు కావలసిన సహాయ సంపత్తి కలుగడమే కాకుండా ధనలాభంకూడా కల్గుతుంది. మీరు బంధువులను గౌరవించడం వారివల్ల బహుమానాలు పొందడం జరుగుతుంది. వినోద కాలక్షేపంలో సంతోషంగా గడుపుతారు. వస్తువాహనాలు కొంటారు. ఇళ్లుకొనడం, తోటల పనులుసంతృప్తిగాజరుగుతవి. అధికార్లవల్లలాభం పొందుతారుమీ క్రిందపనిచేసేనౌకర్లవల్ల మీకు సహాయం కల్గుతుంది. ముఖ్యావసరాలనిమిత్తం ప్రయాణాలు చేస్తారు పితృవర్గ బంధువులవల్ల చికాకులు, అభిప్రాయ భేధాలువచ్చే సావకాశముంది. వృత్తి, వ్యాపారాలు లాభదాయకం. ఉద్యోగంలో గౌరవం పెరిగే సూచనలున్నవి 16 నుంచి 19 పుణ్య కార్యాలు, పెద్దలదర్శనం, సంతోషం, ప్రయాణాలు 20, 21, 22 డబ్బుఖర్చు, అశాంతితోకూడిన ఆనందం.

వృషభం

(కృత్తిక 2, 3, 4, రోహిణి; మృగశిర 1, 2)

మీకు కొన్ని అశాంతికరమైన సంఘటనలు జరుగుతవి. అందువల్ల వచ్చే నష్టము ఉండదు. మీకు అధికారవర్గంవల్ల సహాయం జరుగుతుంది. మీరు ఎదురుచూస్తున్న శుభవార్త వస్తుంది. కుటుంబ వ్యవహారాలు మీకు వ్యతిరేకంగా ఉండడం, అందువల్ల విసుగుదల పడడం జరుగుతుంది. ఆదాయం పెరగడంతోపాటు ఖర్చులుకూడా పెరుగుతవి. బంధువర్గంవల్ల, సంతానంవల్ల సంతోషం కలుగుతుంది. వివాదాలకు దూరంగా ఉండడం చాలా మంచిది, ఈ వారం శ్రమతోకూడిన తృప్తిగా ఉంటుంది. అజాగ్రత్తవల్ల వస్తు నష్టం కలిగే సూచనలున్నవి. వృత్తి, వ్యాపారాలలో భాగస్తులతో అభిప్రాయ భేధాలు రావచ్చు. ఉద్యోగంలో మెళకువగా కాలక్షేపం చేయాలి. 16, 17 ప్రయాణ కష్టం, బంధుమిత్ర విరోధం అశాంతి, ధనవ్యయం. 18 నుంచి 22 సంఘ గౌరవం, విందు భోజనాలు, నూతన వస్త్రధారణం.

మిథునం

(మృగశిర 3, 4; ఆరుద్ర; పునర్వసు 1, 2, 3)

మీకు ఈ వారంలో డబ్బు విషయమై మీరనుకున్నంత సంతోషముండదు. మీ ప్రయత్నలోపముండదు కాని కాలం కొంత వ్యతిరేకంగా ఉండ కుటుంబంలో శుభ సంతోష కార్యాలకు డబ్బు ఖర్చుఅవుతుంది. ఇష్టం లేకపోయినా నూతన వస్తు వాహనాలు కొంటారు ప్రయాణాలు సాగవు. స్థిరాస్తి, పాడిపంటలు అభివృద్ధిగా ఉంటాయి. స్త్రీలతో వివాదాలు, కలహాలు వచ్చే సూచనలున్నవి. కోర్టువ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. గాయాలు, వస్తునష్టం రాకుండాచూచుకోవాలి. బంధు మిత్రాదులతో లాభదాయక ఆలోచనలు చేస్తారు. వృత్తి, వ్యాపారాలలో ధైర్యం కలుగుతుంది నూతన పరిచయాలు కల్గును. ఉద్యోగంలో అభివృద్ధి సూచనలు కన్పడును 16 నుంచి 19 తిప్పట, అశాంతి, అనవసరపు ఇబ్బందులు, అవమాన భయం, శత్రుత్వాలు. 20, 21, 22 బంధువులతోభోజనం, కార్యసాధన, సినిమాలు.

కర్కాటకం

(పునర్వసు 4; పుష్యమి; ఆశ్లేష)

ఈవారం మీకు అంతఅనుకూలంగా కనపడదు. ప్రతీక్షణం ఏదో అనుమానాలతో అంతరంగికంగా బాధపడుతూ ఉంటారు. మీ అదాయానికి మించిన సంసార భారం మిమ్మలను కృంగతీస్తుంది. మీ పలుకుబడి, మర్యాదలకూ తోటుండదు. మీ పరిస్థితులకు అందరు విచారించేవారేగాని మీకు ఉపయోగపడేవారుండరు. విద్యార్థులకు శత్రు వాతావరణంవల్ల మీ జీవిత పురోభివృద్ధికి హంగులు ఏర్పడును. ఈ సమయంలో మీకు ఆప్తులవల్ల కావలసిన సహాయసంపత్తి కలుగుతుంది. లోగడ ఉన్న క్షీణాహం అనుమానాలుపోయి మనోధైర్యం, కార్యాచరణయందు ఉత్సాహం కలుగుతుంది. కుటుంబ భోజన సౌఖ్యం తక్కువ ఓరు ఎదురు చూస్తున్న జాబులు వస్తవి దూరపు ప్రయాణాలు చేస్తారు. కోర్టు వ్యవహారాలు పరిష్కారానికివచ్చే అవకాశాలు కన్పట్టును. పుణ్య ధర్మకార్యాలకు డబ్బు ఖర్చు అవుతుంది. వృత్తి, వ్యాపారాలలో స్థిమితం కలుగుతుంది. ఉద్యోగంలో అనుమానాలు కలుగుచుండును. 16, 17 ప్రయాణాలు, శుభవార్త, ధనలాభం, సంతోషం. 18 నుంచి 22 కుటుంబ అశాంతి, బంధువిరోధం, సంతాన చింత, విసుగుదల.

ధనుస్సు

(మూల; పూర్వాషాఢ; ఉత్తరాషాఢ 1)

ఈ వారం మీకు డబ్బువిషయమై లోటుండదు. మీ కుటుంబ ఖర్చులు కాకుండా ఇతరులవల్లకూడా కొంత నష్టం, అందువల్ల అశాంతికలుగుతుంది. పిల్లలకు వస్తువాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆనందం, ప్రోత్సాహం ఉంటుంది. బంధువుల తాకిడి ఎక్కువ కుటుంబంలో ఒకరికి అనారోగ్యంచేసే సావకాశముంది. స్థిరాస్తి అభివృద్ధి యత్నాలు చురుకుగాసాగవు. చిక్కులు ఏవీ ఉండవు దూర బంధువులనుంచి లాభసూచక వార్తలు వింటారు మీ ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఉద్యోగంలో చిక్కులు తొలగిపోతవి. 16, 17 తిప్పట, ధనవ్యయం, కుటుంబ అశాంతి. 18, 19 జాబులు రావడం, సంతోషం, వస్తుప్రాప్తి. 20, 21, 22 బంధువిరోధం, బద్ధకం, అసంతృప్తి, కార్యవిలంబం.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4; శ్రవణం; ధనిష్ట 1, 2)

మీరు కార్య రంగంలో ముందుకు సాగిపోవడానికి దైవ సహాయం ఎక్కువగా కనపడుతుంది. ఆప్తులు, అనుచరులు మీకు కుడిభుజంగా ఉండి సహాయం చేస్తారు. మీకు పైకి గడ్డుగా కనపడే సమస్యలు శ్రమలేకుండా పరిష్కారమౌతవి. డబ్బుకు లోటుండదు. వస్తువాహనాల నిమిత్తం, ఇతరులకు కానుకల క్రింద ఖర్చు పెరిగిపోతుంది. మీరు ప్రయాణాలలో జాగ్రత్తగా ఉండాలి. స్థిరాస్తి అభివృద్ధికి కాలం అనుగుణంగా ఉంది. కుటుంబంలో శుభ కార్యాలు నెరవేరుతవి. కానీ స్త్రీలతో అభిప్రాయ భేధాలు రావచ్చును. వృత్తి, వ్యాపారాలు లాభదాయకంగా ఉంటవి. ఉద్యోగంలో తృప్తి ఉంటుంది. 13, 17 గొప్పవారి సహాయం, ధనలాభం, గౌరవం. 18, 19 చికాకులు, అనారోగ్యం. అసంతృప్తి. 20, 21, 22 శుభవార్త, బంధు భోజనం, మనోధైర్యం, వినోద కాలక్షేపం.

కుంభం

(ధనిష్ట 3, 4; శతభిషం; పూర్వాభాద్ర 1, 2, 3)

మీకు ఈ వారం యోగదాయకంగా ఉంటుంది. డబ్బు రాబడి కూడా అంచనాకు మించి ఉంటుంది కార్యార్థం పిల్లల కోసం సంతోషంగా డబ్బు ఖర్చు పెడతారు. ఇనుప యంత్రాల వ్యాపారస్తులకు శుభప్రదమైన కాలం. విలాస, భోగాలలో ధనం చాలా భాగం గడిచి పోతుంది. విశ్రాంతి లేకుండా గడుపు దాహమని శ్రమపడతారు. మీకు తెలియకుండా ఇబ్బంది లేని అతృప్తి మనసులో కల్గుతూ ఉంటుంది. స్థిరాస్తిని పరించి చికాకులు కలుగవచ్చు ఇరుగు పొరుగు వారితో జాగ్రత్తగా మెలగాలి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం కల్గుతుంది. ఉద్యోగంలో అభివృద్ధి సూచనలు కన్పడును. 16, 17 తిప్పట, డబ్బు ఖర్చు, వృథా ఆలోచనలు. 18, 19 పెద్దల దర్శనం, ధనలాభం, 20, 21, 22 పి వారాలు, సౌఖ్యం.

మీనం

(పూర్వాభాద్ర 4; ఉత్తరాభాద్ర; రేవతి)

మీకు లౌకిక వ్యవహారాలలో అనుకూలత, లాభం, గౌరవం ఎప్పుడుంటుంది. కొన్ని చిక్కులు కలుగ కేయాన్నం, బంధు మిత్రుల దర్శనం, యందలో మీకు ఆప్తులవల్ల కావలసిన సహాయసంపత్తి కలుగుతుంది. లోగడ ఉన్న క్షీణాహం అనుమానాలుపోయి మనోధైర్యం, కార్యాచరణయందు ఉత్సాహం కలుగుతుంది. కుటుంబ భోజన సౌఖ్యం తక్కువ ఓరు ఎదురు చూస్తున్న జాబులు వస్తవి దూరపు ప్రయాణాలు చేస్తారు. కోర్టు వ్యవహారాలు పరిష్కారానికివచ్చే అవకాశాలు కన్పట్టును. పుణ్య ధర్మకార్యాలకు డబ్బు ఖర్చు అవుతుంది. వృత్తి, వ్యాపారాలలో స్థిమితం కలుగుతుంది. ఉద్యోగంలో అనుమానాలు కలుగుచుండును. 16, 17 ప్రయాణాలు, శుభవార్త, ధనలాభం, సంతోషం. 18 నుంచి 22 కుటుంబ అశాంతి, బంధువిరోధం, సంతాన చింత, విసుగుదల.

ప్రాక్ పశ్చిమ అధినేతల సమావేశం

జూలై నెలలో జరుగ వచ్చునట

మనిల్లా, మార్చి 13

పాక్, పశ్చిమ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం వచ్చే జూలై నెలలో జరుగవచ్చునని బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా విదేశాంగ మంత్రులు ఆశాభావాన్ని వెల్లడిస్తున్నారు.

శిఖరాగ్ర సమావేశ సన్నాహాలకు సంబంధించి సోవియట్ ప్రధాని బుల్గానిన్ ఇటీవల ఐసెన్‌హోవర్‌కు కొత్తగా పంపిన లేఖపై విదేశాంగ మంత్రులు ముగ్గురు నిన్నటి దినం ఇక్కడ బ్రిటిష్ రాయబార కార్యాలయంలో 90 నిముషాల పాటు చర్చలు జరిపారు. మార్చి 31 తేదీన బుల్గానిన్ వ్రాసిన లేఖకు పది రోజుల్లో ఐసెన్‌హోవర్ ఒక సమాధానం పంపవచ్చునని తెలుస్తున్నది.

గవర్నర్ ప్రసంగ సమయంలో రౌడీ చర్యలు

పంజాబ్ విధానసభలో ఒక తీర్మానానికి నిరసనగా వాకౌట్

న్యూఢిల్లీ, మార్చి 14

గత ఫిబ్రవరి 10వ తేదీన గవర్నర్ ప్రసంగం సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు సభనుంచి నిష్క్రమించినందుకు నిరసనను ప్రకటిస్తున్న ఒక కాంగ్రెస్ సభ్యుని తీర్మానాన్ని ఆమోదించినందుకుగాను ముందు మొత్తం ప్రతిపక్ష సభ్యులంతా సభనుంచి నిష్క్రమించారు.

ఇటువంటి తీర్మానం ప్రవేశపెట్టబడటం అప్రజా స్వామికమేగాకచట్టవిరుద్ధం అని శాసనసభల చరిత్రలో ఇటువంటి పంజాబ్ విధాన సభనుంచి నేడు ప్రతిపక్ష సభ్యులంతా వాకౌట్ చేశారు.

తీర్మాన ప్రతిపాదకుడైన సర్దార్ భూపేంద్రసింగ్ గవర్నర్ ప్రసంగ సమయంలో సభ్యులు రౌడీచర్యలకు పూనుకొని ఆయనను ప్రసంగించకుండా చెయ్యటం చట్టవిరుద్ధమైన చర్య అనీ ఈ విషయంపై శాసనసభ కమిటీ ద్వారా విచారణ జరిపించి తగిన చర్యలు గైకొనాలని అన్నారు.

తీర్మానం ఓటంగికు పెట్టడం ఇంతవరకు జరగలేదని ప్రతిపక్ష సభ్యులు ప్రకటించారు.

బెడాపు (సౌదీ అరేబియా.) మార్చి 14

బెడాలోని ఈజిప్టు రాయబార కార్యాలయంపై ఒక గుంపు దాడి చేయటానికి ప్రయత్నించిందన్న వార్తను సౌదీ అరేబియా అధికారులు ధృవపరచారు.

ఈజిప్టు రాయబార కార్యాలయాన్ని దగ్ధం చేయటానికి అవసరమైన చర్యలు తీసుకొనబడినవని కూడా వీరు వెల్లడించారు.

...ని కొంత మంది ప్రయత్నిస్తారు. అనువల్ల పెద్దగా వచ్చే నష్టం లేకపోయినా ఆందోళన, మనోభీతి కల్గుతుంది. డబ్బు చేతినిండా ఉంటుంది. కుటుంబంలో వస్తువాహనాల నిమిత్తం, సంతోషంతో ఖర్చు చేస్తారు. దూరపు ప్రయాణాలు చేస్తారు. మీ ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కోర్టు వ్యవహారాలు నష్టం కల్గే భయ కల్గుతుంది, శుభ కార్యాలు నెరవేరుతవి. వృత్తి, వ్యాపారాలు శ్రమతో పాటు లాభాలు కూడా పెరుగుతవి. ఉద్యోగంలో విశ్రాంతి ఉంటుంది 16, 17 అధికార్ల ఆదరణ, శుభవార్త, డబ్బు రాబడి. 18, 19 అసౌఖ్యం, డబ్బు ఖర్చు, అడ్డంకులు. కార్యాలస్యం. 20, 21, 22 గౌరవం, మృష్టాన్నం, బంధు మిత్రుల దర్శనం,

నేడే చూడండి! నేడే చూడండి!

పొన్నలూరి వారి

భాగ్యరేఖ

జమున, ఎన్. టి. రామారావు, జానకి, రేలంగి

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

కామ్యాబ్—హైదరాబాద్

(Cima) —పూర్ణా రిలీజ్—

నేడే చూడండి! నేడే చూడండి!!

ఎస్. సి ఫిలిమ్ వారి

మిస్. బాంబే

నళినీజయవంత్, విజయలక్ష్మి, అజిత్, రెహమాన్, తివారీ, రమేష్ బాకూర్, భగవాన్

అశోక్	మనోహర్	స్టేట్
హైదరాబాద్	సికింద్రాబాద్	హైదరాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

(Trupix) — విజయ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!

మోడరన్ థియేటర్స్ వారి

వీరకంకణం

తారాగణం: ఎన్. టి. రామారావు, జమున, కృష్ణకుమారి, గిరిజ, జగ్గయ్య, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

చిత్ర సికింద్రాబాద్

(Cima) —పూర్ణా రిలీజ్—

నేడు 2-30 గంటలకు ప్రారంభం!

విజయగోపాల్ వారి

గంగాగౌరీసంవాదం

నటీనటులు: జానకి, కృష్ణకుమారి, సీత, రమణారెడ్డి, నాగయ్య, సి. హెచ్. నారాయణరావు, రాగిణి, హేమలత

సాయిటాకీస్ బోలారం

గమనిక: 17 నుంచి 19 వ తేదీవరకు రోజు 2-30 లకు మ్యాటనీగలదు.

(Cima) — పూర్ణా రిలీజ్ —

26 వ సంయుక్త వారం!

చిత్రాలు ఇలా వస్తాయి, అలా పోతాయి. కాని మీ మనస్సులో హత్తుకుపోయే చిత్రం ఒక్కటే— అది...

ఎ.వి.ఎమ్. వారి

భాభి

AVM PRODUCTIONS

ప్రభాత్ హైదరాబాద్ (జూబిలీకి సమీపిస్తోంది) **అలంకార్** సికింద్రాబాద్ (ఆఖరివారం)

ఇంకా జిల్లా కేంద్రాలలో కూడా

ఆటల సమయాలు: 3-00, 6-15, 9-30

(Trupix) — కర్ణాటక రిలీజ్ —

జయప్రదమైన 6వ సంయుక్త వారం!

ముక్తిముద్దుల్ని చేసే గారడి దృశ్యాలతో నిండిన ఏకైక పౌరాణిక చిత్రం

సందీ పిక్చర్స్ వారి

శ్రీకృష్ణ గారడి

(అను భీముడ్డున గర్వ భంగం)



: నటీనటులు :

జగ్గయ్య, అమరనాథ్, ఎ. వి. సుబ్బారావు, శివరావు, సూర్యకళ, రేవతి, కనకం

కమల్	రాజేశ్వర్	లక్ష్మి	ప్రభాత్
హైదరాబాద్	సికింద్రాబాద్	వరంగల్	నిజామాబాద్

నేడు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

(TRUPIX) — ప్రభాత్ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్ —

ఆగ్నేయ రైల్వేలో కొత్త రైల్వే మార్గం సర్వే

న్యూఢిల్లీ, మార్చి 14

ఆగ్నేయ రైల్వేలో సంబల్పూర్ టాటాలాగడ రైల్వే లింకును గురించి సర్వే జరిపించడానికి రైల్వేబోర్డు అనుమతించినది. ఆగ్నేయ రైల్వే అధికారులు యీ సర్వేను నిర్వహిస్తారు.

స్థానిక పరిపాలనశాఖమంత్రి హనుమకొండ పర్యటన

హైదరాబాదు, మార్చి 15

స్థానిక పరిపాలన శాఖామాత్యుడు శ్రీ బి. బ్రహ్మానందరెడ్డి గారు మార్చి 17 వ తేదీ మధ్యాహ్నం కారులో హనుమకొండకు బయలుదేరి వెడతారు

విమాన సర్వీసులో హైదరాబాదు నగరం ప్రాముఖ్యత

త్వరలో వైమానిక శిక్షణ ఎకాడమీ స్థాపించబడనున్నట్టు వార్త

హైదరాబాదు, మార్చి 15

విమాన సర్వీసులకు సంబంధించినంత వరకు ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాదునగరం మంచి వసతి గల కేంద్ర స్థానంలో ఉన్నది. ఇక్కడ ఇండియన్ ఎయిర్ లైన్సుకు చెందిన ఒక పెద్ద ఓవర్ హాల్ కేంద్రం. భారత విమాన దళానికి చెందిన వైమానికులకు ఉన్నత శిక్షణ ఇచ్చుటకై విమాన దళాల ఎకాడమీ స్థాపింపబడి ఉన్నందునవే యీ నగరంయొక్క ప్రాముఖ్యము విదితమవుతున్నది.

బెంగుళూరూ, మద్రాసు కు దాదాపు సమాన దూరంలో ఉండి, విమాన సర్వీసులకు మంచి కూడలి స్థానంగా హైదరాబాదు పనికివస్తున్నది. వివిధ మార్గాలలో ప్రయాణం చేసే వారికి ఇది చాలా అనువైన కేంద్రంగా ఉన్నది.

మద్రాసు - ఢిల్లీ, బెంగుళూరు - బొంబాయి విమానసర్వీసులను ఎయిర్ లైన్స్‌వారు హైదరాబాదుమీదుగానే నడిపిస్తున్నారు. గమ్యస్థానాలకు చేరే వేళలు, దేశంలోనూ, విదేశాల్లోనూ గల ఇతర స్టేషన్‌లకు సర్వీసులు బయలుదేరే సమయాలతో సమన్వయం చేయబడినవి, ఆంధ్రప్రదేశ్‌లో విమాన సర్వీసు సౌకర్యం గలిగిన మరొక నగరం విశాఖపట్టణం కలకత్తా-మద్రాసు విమాన సర్వీసు విమానాలు ప్రతిరోజూ విశాఖపట్టణం మీదుగానే పోతున్నవి.

రాష్ట్రంలో విమానాశ్రయాలు

బేగంపేట విమానాశ్రయం అన్ని ఋతువులలో పనిచేస్తుంది. పూర్తిసౌకర్యాలు గలవు దొనకొండ, రాజమండ్రి వాతావరణం బాగావుంటే పనిచేస్తాయి. కడప అన్నిరుతువులలో పనిచేస్తుంది. రన్‌వే నిర్మించబడుతున్నది. విజయవాడ, విశాఖపట్టణం, వరంగల్లు అన్ని రుతువులలో పనిచేస్తాయి. ఈ విమానాశ్రయాలన్నీ కేంద్రప్రభుత్వం యాజమాన్యంలో న్యూఢిల్లీలోని పౌర విమాన సర్వీసు డైరెక్టర్ అజమాయిషీలో పనిచేస్తున్నాయి. ఖమ్మం మెట్టులో రాష్ట్రప్రభుత్వం యాజమాన్యంలో వాతావరణం మామూలుగా బాగా వుంటే పనిచేసే విమానాశ్రయం. ఆదిలాబాదులో వాతావరణం బాగా ఉండనవసరంలేకుండా ఉండే విమానాశ్రయం స్థాపించబడుతున్నాయి

ముఖ్యమంత్రి ప్రకటన

(1వ పేజీ తరువాయి)

ఎన్నికలలో ఏ మంత్రిగాని ఎటువంటి క్రమ చర్యలకు పూనుకోలేదు.

"ఉపఎన్నిక సమయంలో ఇరిగేషన్ మంత్రి శ్రీ జె.వి. నరసింగరావుగారు బుగ్గారం నియోజకవర్గంలో ఒక గ్రామంలోని పట్వారీని ఉద్యోగంనుండి తొలగించారనీ, దానికి ప్రతిఫలంగా ఆ గ్రామస్తులు కాంగ్రెస్ వారికి ఓట్లు ఇవ్వటానికి వాగ్దానం చేయటం జరిగిందనీ కమ్యూనిస్టు పార్టీ ఉపనాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డిగారు నిన్నటి దినం అసెంబ్లీలో ఆరోపించారు ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసినందువల్ల ఆ పట్వారీని పనినుండి తొలగించటం జరిగినదనీ, ఎన్నికలకు తనకు సంబంధంలేదనీ ముఖ్యమంత్రి అన్నారు. వరంగల్ ఇంజనీరింగ్ కళాశాల స్థాపన విషయాన్ని ప్రస్తావించి తప్పనిసరిగా అది అక్కడ స్థాపించబడుతుందని ముఖ్యమంత్రి మరొకసారి హామీ ఇచ్చారు.

సంపూర్ణాధికారాలు కల అణుశక్తి కమిషన్ స్థాపన

బొంబాయి, మార్చి 14

సంపూర్ణమైన కార్య నిర్వహణాధికారాలూ, ఆర్థికాధికారాలూ కల ఒక అణుశక్తి కమిషన్ను స్థాపించడానికి భారతప్రభుత్వం నిశ్చయించింది ఇందుమీదుగ ఇది రైల్వేబోర్డు వంటిదిగాఉంటుంది డా॥ హోమీజెహాంగీర్ భాభా ఈ సంస్థ అధ్యక్షులుగాఉంటారు. భారతప్రభుత్వ అణుశక్తి శాఖ కార్యదర్శి డా॥ హోమీజెహాంగీర్ భాభా పత్రికా ప్రతినిధుల సభలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ 1948 నుంచీ సలహా సంస్థగా పనిచేస్తూ ఉండిన కమిషన్ స్థానాన్ని ఈ కొత్త కమిషను ఆక్రమిస్తుందని అన్నారు.

న్యూఢిల్లీ, మార్చి 15

ఉభయ దేశాల మధ్య రాయబారుల స్థాయిలో దౌత్య సంబంధాలు నెలకొల్పుకోవటానికి ఇండియా, ట్యునీషియా దేశాలు నిశ్చయించుకొన్నట్టు అధికారింగా నేడు ప్రకటించబడినది.

మార్చి 21వ తేదీన బ్రహ్మాండమైన విడుదల

బసంత్ పిక్చర్స్ వారి

రామభక్త హనుమాన్

(తెలుగు)

పాటలు, మాటలు	సంగీతం	స్టూడియో
శ్రీ శ్రీ	విజయభాస్కర్	ఫిలింసెంటర్, మద్రాసు
దీపక్ మహల్	చిత్ర	మార్కండేయ
హైదరాబాద్	సికింద్రాబాద్	వరంగల్

(Trupix) —పూర్ణా రిలీజ్—

నేడే చూడండి! నేడే చూడండి!!

ఈ సంవత్సరంలో నిర్మించబడిన పౌరాణిక చిత్రాలన్నిటిలోకి ఉత్తమమైనది.
ఆబాలగోపాలాన్ని ఉర్రూతలూగిస్తున్న సంగీత వినోదాలతో నిండిన చిత్రం.....

అశోకా పిక్చర్స్ వారి

భూలోక రంభ



నటీనటులు: అంజలి, జెమినీ గణేశన్, రేలంగి, రాజసులోచన, చలం, ముక్కామల, ఇ.వి.సరోజ

దర్శకత్వం: యోగానంద్

ప్యారడైజ్	సాగర్	రామా
సికింద్రాబాద్	హైదరాబాద్	వరంగల్

నేడు 3 ఆటలు: 2-00, 6-00, 9-45

(TRUPIX) — చమ్రియా రిలీజ్ —

భారతీయ కంపెనీల చట్టం

లీగల్ నోటీసు

హైదరాబాద్‌లోనున్న ఆంధ్రప్రదేశ్ యొక్క జ్యూడికేచర్ హైకోర్టులో (ఆర్డినరీ ఒరిజినల్ సివిల్ జూరిస్‌డిక్షన్)

ఓ. పి. నెం: 222-1957

పిటిషనర్లు

మొదట 1880 ఫ. సంవత్సరపు 4వ హైదరాబాదు కంపెనీల చట్టం క్రిందను ఆ తరువాత భారతీయ కంపెనీల చట్టం క్రింద రిజిష్టరు చేయబడి, హైదరాబాద్‌లో, హుసేన్ సాగర్ టాంక్ బండ్ దిగువ 1-2-593 నెంబరులో రిజిష్టర్డు కార్యాలయం ఉన్న పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ అయిన తాజ్‌క్లబ్ వర్క్స్ లిమిటెడ్

మరియు

రెస్పాండెంటు

ది ఇండస్ట్రియల్ ట్రస్ట్‌ఫండ్ (హైదరాబాద్ ప్రభుత్వం) పస్తుతం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు పరిశ్రమల శాఖల నడుమ

1956 సంవత్సరపు భారతీయ కంపెనీల చట్టం విషయంలోను

మరియు

హైదరాబాద్‌లోని తాజ్‌క్లబ్ వర్క్స్ లిమిటెడ్ విషయంలోను

రెస్పాండెంటుకు, 31-1-1958వ తేదీ నాటి తనఖా క్రింద ఇవ్వవలసిన ముత్తం అయిన రు. 24,407-5-6ల బాకీకై తనఖానురిజిష్టరు చేయుటకుగాను హైకోర్టులో 22-8-1957 వ తేదీన సదరు కంపెనీచే రికార్డు చేయవలసినదిగా కంపెనీల రిజిష్ట్రారును ఆదేశించాలని కోరుతు, భారతీయ కంపెనీల చట్టంలోని 138 వ సెక్షను క్రింద ఒక దరఖాస్తు ఇవ్వబడినదని, సదరు దరఖాస్తు 19-3-1958 వ తేదీన విచారించబడవలెనని ఆదేశించ బడినదని ఇందు మూలముగా ప్రకటించబడినది.

కంపెనీ యొక్క ప్రమోటరుగాని లేక కంట్రిబ్యూటర్‌గాని, కంపెనీల చట్టం క్రింద సదరుకంపెనీకి కావలసిన ఆదేశాలను ఇవ్వడానికి చేసే ఆర్డరుని వ్యతిరేకించ దలచినచో, ఆ పనికై తను స్వయంగాగాని లేక తన అడ్వొకేటు ద్వారాగాని విచారణ జరిగే సమయంలో హాజరు కావలెను.

దరఖాస్తు నకలును, కంపెనీ యొక్క ప్రమోటరు లేక కంపెనీ వ్యాపారానికి సంబంధించిన వ్యక్తిగాని, పొందగోరినచో, అందుకయ్యే నిర్ణీత ఖర్చులను చెల్లించి క్రింద సంతకం చేసిన వారి నుంచి పొందవచ్చును.

హైద్రాబాద్
1958 మార్చి 18

కె. ఏ. ముఖ్తదార్
పిటిషనర్‌కు అడ్వొకేటు

Printed and Published by Srimati Seeta Yudhvir at Vir Milap Press, Mukrramjahi Road. Hyderabad.

Editor: K. S. Subrahmanyam

ఒక అందమైన అమ్మాయి అహంభావాన్ని ఆమె ప్రణయం ఏ విధం అణచినదీ ఈ చిత్రంలో చూడండి

నరసు స్టూడియో వారి

సితారోంసే ఆగే

తారాగణం: అశోక్‌కుమార్, వైజయంతీమాల, జగదీప్, నీతి, షమ్మీ, మన్ మోహన్ కృష్ణ, జానీవాకర్

దర్శకత్వం: సత్యన్ బోస్ సంగీతం: ఎస్. డి. బర్మన్

త రాబోతున్న చిత్రం

జమరుద్	అజంతా
హైదరాబాద్	సికింద్రాబాద్

(Trupix) - పద్మాలా పిక్చర్స్ రిలీజ్ -

గురువారం, మార్చి 20వ తేదీన బ్రహ్మాండమైన విడుదల!

నటీనటులు: నాగేశ్వరరావు, ఎన్.టి. రామారావు, ఎస్.వి. రంగారావు, జమున, గోపీకృష్ణ, హేమలత, హెలెన్, ఇ.వి. సరోజ, కమలలక్ష్మణ్

కమల్	హైద్రాబాద్	అలంకార్	సికింద్రాబాద్	లక్ష్మి

(Trupix) —కర్ణాటక రిలీజ్—